మనం
కృష్ణా / గుంటూరు
ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు
బుధవారం | 9 | సెప్టెంబర్ | 2026 | పేజీలు: 9

## కలెక్టర్ల సమావేశ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



6 లో



# రైజ్ వేదికపై..
# రైజింగ్ ఏఐ స్టార్ మహిళలు



పి.మీరాహుస్సేన్ ఖాన్

- శిక్షణ పూర్తిచేసుకున్న ఏఐ 4 అష్యూర్ తొలి బ్యాచ్
- 31 మందిలో కొందరికి ఫుల్టైమ్ ఉద్యోగ అవకాశాలు
- మిగిలిన వారికి వర్క్ ఫ్రమ్ హోమ్, ఫ్రీలాన్స్ ఉపాధి
- సత్తా చాటిన మన స్వయం సహాయక సంఘాల మహిళలు
- సర్టిఫికెట్లు, ఆఫర్ లెటర్లు అందజేసిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- ఆరెంజ్ ఎకానమీలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషిచేస్తున్నట్లు వెల్లడి

4 లో

-విజయవాడ, మనంబ్యూరో



4 లో

## స్వచ్ఛ గ్రామాలతోనే...
# స్వర్ణాంధ్ర సాధ్యం

- ప్లాస్టిక్‌కు దూరంగా.. పరిశుభ్రతకు చేరువగా ముందడుగు వేయాలి
- పరిశుభ్రమైన పరిసరాలతో ఆరోగ్యకర సమాజ నిర్మాణం
- స్వచ్ఛతా ర్యాలీలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల
# పరిష్కారంలో జాప్యం వద్దు

- బాధితులకు పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలి
- సున్నిత ప్రాంతాల్లో కాన్ఫిడెన్స్ బిల్డింగ్ చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

5 లో



# జగ్గయ్యపేట మున్సిపాలిటీ పరిధి 36 వార్డులు గా పెంపుకు కౌన్సిల్ ఆమోదం



## ప్రాంతాలవారీగా బూతులను ఓటులను ఖరారు చేయాలని కౌన్సిల్ సభ్యుల సూచన

జగ్గయ్యపేట సెప్టెంబర్ 9 మనం న్యూస్: జగ్గయ్యపేట మున్సిపాలిటీలో 31 వార్డులుగా ఉన్న మున్సిపల్ వార్డులను 36కు పెంచాలన్న ప్రతిపాదనకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తమ ఆమోదం తెలిపారు. వార్డు సరిహద్దుల ఎంపిక పోలింగ్ బూతులు ఓటర్ల ను ఎంపిక విధానాలపై పలు సందేహాలను కౌన్సిల్ సభ్యులు సభలో వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ అత్యవసర సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పి వి వి డి ప్రసాదరావు మాట్లాడుతూ పట్టణంలో ఇప్పటివరకు 44, వేల 0 46 ఓటర్లను 1.1.26 నాటికి ఖరారు చేయడం జరిగిందని ప్రాంతాలవారీగా ఓటర్లను గుర్తించి సంబంధిత బూతులు ఓటు వేసే అవకాశాన్ని కల్పిస్తామని సమావేశంలో తెలిపారు. ఈనెల 5వ తేదీ నాటికి వార్డు ఫౌండరీస్ డ్రాఫ్ట్ ప్రపోజల్ తయారుచేసి ఫారం ఒకటిలో పెట్టి నోటిఫికేషన్ రిలీజ్ చేయడం జరిగిందని కమిషనర్ ప్రసాద్ తెలిపారు. ఈ ప్రపోజల్స్‌పై అభ్యంతరాలు సూచనలు ఉంటే పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ విభాగానికి తెలియజేయాలని కోరారు. సభ్యుల సూచనల ను పరిశీలించి నిబంధనల ప్రకారం తప్పనిసరిగా మార్పులు చేయటం జరుగుతుందని అన్నారు. సమావేశం సందర్భంగా వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, హఫీ జున్నిసా , సభ్యులు కొలగాని రాము, పేరం సైదేశ్వర రావు, కన్నెబోయిన రామలక్ష్మి, గీ తారాణి తదితరులు మాట్లాడుతూ గతంలో ఓటర్ల జాబితా గజిబిజిగా ఉండేదని రానున్న ఎన్నికలకు సంబంధించి అలాంటి పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల కోర్టుకు వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డోర్ నెంబర్ల ప్రకారం కాకుండా ప్రాంతాలవారీగా బూతులను ఓటర్లను



ఖరారు చేయాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర సమాధానం ఇస్తూ సభ్యులు చేసే ఫిర్యాదులను పై అధికారులు విచారణ చేస్తారని వార్డుల సరిహద్దు ఖరారు ఓటర్ల ఎంపికలో అధికారుల కే తప్ప ప్రజా ప్రతినిధులకు ఎలాంటి పాత్ర ఉండదని అన్నారు. సభ్యులు చేసే సూచనలను అధికారులు పరిగణలోకి తీసుకొని తగిన మార్పులు చేర్పులు చేయాలనీ సూచించారు. కాగా సమావేశంలో వైస్ చైర్మన్ హఫీ జున్నీసా, వట్టెం మనోహర్ లు వార్డుల పెంపులో అధికారుల తీరు సక్రమంగా లేదని విమర్శించారు. వార్డులు ఖరారు చేయటంలో అలానే సరిహద్దుల నిర్ణయం,బూతుల వారీగా ఓట్ల కేటాయింపు సరిగా జరగలేదని దీనిపై ఫిర్యాదు చేస్తున్నట్లు ప్రకటించారు.

# ఇనాం భూముల బాధితుల వినూత్న నిరసన

## రెండవ రోజు రిలే దీక్ష శిబిరంలో అర్ధనగ్న ప్రదర్శన



జగ్గయ్యపేట సెప్టెంబర్ 9 మనం న్యూస్: ఈనామ్ భూముల బాధితులు రెండవ రోజు రిలే నిరాహార దీక్షలో అర్ధ నగ్న ప్రదర్శన చేసి తమ నిరసనను తెలియజేశారు పదేళ్ల సర్వీస్ ఈనం భూముల పంచాయితీ పరిష్కారం చేయాలంటూ జగ్గయ్యపేటలో ఈనం భూ బాధితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా బాధితులు తమ బాధలను వివరించారు. అధికారుల నేతల చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోయాం అని ఇక నిరసన బాటే శరణ్యం అంటు బాధితులు నిరసనలకు దిగారు. భూమి ఉన్నా ప్రయోజనం లేదనీ కుటుంబాల భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేయలేక.. పిల్లలను చదివించడానికి డబ్బులేక సతమతం అవుతున్నామని వాపోయారు.మా దారి ఎటు మా గోడు ఎవరికి చెప్పుకోవాలి? అంటూ బాధితుల ఆవేదన వ్యక్తం చేశారు.సీఎం గారూ.. ఇకనైనా మా సమస్యను పరిష్కరించండి అంటూ నినాదాలు చేశారు.పదేళ్ల భూముల బాధకు ముగింపు పలకాలని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సమస్య పరిష్కారం అయ్యే వరకు ఉద్యమం కొనసాగిస్తామంటు ఇనాం భూముల బాధితుల సంఘం నేతలు స్పష్టం చేశారు. రెండవ రోజు దీక్ష శిబిరంలో కార్యక్రమంలో చింతపల్లి వివెన్ ప్రసాద్, నూకల బాలకృష్ణ, ఎలమర్తి శరత్ బాబు, వరగాని సుధాకర్, ఎన్.రవీంద్రబాబు, పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని పట్టణ ప్రముఖ నేత్ర వైద్యులు సామినేని నరసింహారావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య శెట్టి ,దుర్గాప్రసాద్ దీక్షా శిబిరం సందర్శించి దీక్షలో పాల్గొన్న వారికి పూలమాలలు వేసి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. పెద్ద సంఖ్యలో ఈనామ్ భూ బాధితులు రిలే నిరాహార దీక్షా శిబిరం లో పాల్గొన్నారు.

### రిలే నిరాహార దీక్ష శిబిరానికి మద్దతు

ఈనం భూము ల సమస్యలను పరిష్కరించాలంటూ జగ్గయ్యపేటలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు పలు ప్రాంతాల నుంచి నేతలు తరలివచ్చి మద్దతు ప్రకటించారు. విజయవాడ ,నందిగామ ప్రాంతాల నుంచి ఈనామ్ భూములకు సంబంధించిన బాధితులు నాంపల్లి ఉమామహేశ్వరరావు, కన్నెగంటి శివరామ ప్రసాద్ ,చలసాని నిత్య శ్రీనివాసరావు, తేలుగుంట్ల సుధాకర్ ,ఎస్కె నజీర్ తదితరులు దీక్ష శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# ఐసీఐసీఐ లైఫ్ పార్ట్నర్ స్టాక్ 2.0ను ఆవిష్కరించిన ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్

గాంధీనగర్ సెప్టెంబర్ 8 మనం న్యూస్: ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ తమ పార్ట్నర్ స్టాక్కు మరిన్ని సామర్థ్యాలను జోడించి 'ఐసీఐసీఐ లైఫ్ పార్ట్నర్ స్టాక్ 2.0'ను ఆవిష్కరించింది. ఏఐ ఆధారిత టూల్స్, భాగస్వాములు-సిస్టమ్స్ మధ్య విస్తృత అనుసంధానతతో పాటు సేల్స్, ఆన్బోర్డింగ్, కస్టమర్ సర్వీసింగ్లో డిజిటల్ సామర్థ్యాలను ఇందులో పొందుపర్చింది. ఈకోట్ యాప్ కస్టమర్ సెగ్మెంట్, జీవిత దశ ఆధారంగా తగిన ప్రోడక్టులను సిఫార్సు చేయడంతో పాటు వ్యక్తిగతీకరించిన కొటేషన్లను రూపొందించేందుకు అడ్వైజర్లకు సహాయపడుతుంది . లివా ఏఐ చాట్బాట్ ద్వారా ప్రోడక్ట్ ఫీచర్లు, కొటేషన్లను యాక్సెస్ చేసుకునే అవకాశం ఉంటుంది.

ICICI PRUDENTIAL
LIFE INSURANCE
Ke Saath Zimmedari Lagey Pyaari
Trusted by over 20 crore Indians in 25 YEARS

పార్ట్నర్ సీఆర్ఎం ప్లాట్ఫాంలతో అనుసంధానం, ఏపీఐ సర్వీసుల ద్వారా కస్టమర్ సర్వీస్ రిక్వెస్టులను డిజిటల్గా నిర్వహించవచ్చు. ఆధార్, సీకేవైసీ, వాహన్, జీఎస్టీఎన్, ఈపీఎఫ్వో, సీఏఎస్, పెర్ఫియోస్ వంటి డేటాబేస్ల అనుసంధానంతో అప్లికేషన్లో దాదాపు 70 శాతం వివరాలు ప్రీ-ఫిల్ అవుతాయి. ఏఎస్బీఏ, వాట్సాప్ ఆధారిత చెల్లింపులతో ప్రీమియం చెల్లింపు సౌలభ్యం కల్పించింది. ఏఐ ఆధారిత ప్రీ-ఇష్యూయెన్స్ వీడియో వెరిఫికేషన్ రిస్క్, మోసాలను గుర్తించడంలో తోడ్పడుతుంది. 200కు పైగా పార్ట్నర్-సిస్టమ్ ఇంటిగ్రేషన్స్, 99 శాతం డిజిటల్ బిజినెస్ అప్లికేషన్లతో సంస్థ డిజిటల్ సామర్థ్యాలను విస్తరించింది.

# 10వ తేదీ నాటికి బహిరంగ విచారణ పూర్తి చేయాలి



## జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి

గుంటూరు, సెప్టెంబర్ 8 : (మనం న్యూస్ ప్రతినిధి) ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియ (ఎస్.ఐ.ఆర్) పెండింగ్ దరఖాస్తుల బహిరంగ విచారణ ఈ నెల 10వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి స్పష్టం చేశారు.ఎస్.ఐ.ఆర్ పై తహసీల్దార్లతో మంగళవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.బుక్ ఏ కాల్ విధానంలో వచ్చిన అభ్యర్థనలను వేగంగా పరిష్కారం కావడానికి కనీసం గంటకు ఒకసారి యాప్ ను సందర్శించాలని అన్నారు. ఫారం 6,7,8 లలో వచ్చిన క్లెయిమ్ పైనా దృష్టి సారించాలని ఆదేశించారు. నిబంధనల మేరకు కాలానుగుణంగా రాజకీయ పార్టీలకు అందించాల్సిన సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు.బూత్ స్థాయి అధికారులు (బి.ఎల్.ఓ) తమ పరిధిలో గల పన్నెండు వందల ఓటర్ల వివరాలు, ఫోటోలు విధిగా పరిశీలించాలని, వాటిలో తప్పులు ఉన్నా, ఫోటో జత కాకపోయినా బాధ్యులు అవుతారని చెప్పారు. ప్రతి విద్యా సంస్థలో ఓటరు అక్షరాస్యత క్లబ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు.జన గణన కింద విచారణ పూర్తి కావలసిన అంశాలపైనా దృష్టి సారించాలని అన్నారు.ఖాళీగా ఉన్న ఇళ్ళ వివరాలు,తాళాలు వేసిన ఇళ్ళ వివరాలు సంబంధిత పోర్టల్ లో నమోదు చేయాలని చెప్పారు. రెవెన్యూ సేవలు ప్రజలకు చేరువ చేయాలని ఆదేశించారు.రీ సర్వే వంటి ప్రక్రియపై ఆయా గ్రామాల్లో స్పష్టమైన అవగాహన ఉండాలని చెప్పారు.రీ సర్వే విధానంపై ప్రతి ఒక్కరూ వివరించగలగాలని అన్నారు. క్షేత్ర స్థాయి సిబ్బంది విస్తృతంగా ప్రజలతో మమేకం కావాలని,త్వరితగతిన సేవలు అందించాలని చెప్పారు.

# గవర్నర్‌పేటలో హోటళ్లు, మెస్లపై ముమ్మర తనిఖీలు



విజయవాడ,సెప్టెంబర్,08,(మనం న్యూస్): విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రజారోగ్య విభాగం అధికారులు మంగళవారం ఉదయం గవర్నర్పేట ప్రాంతంలో హోటళ్లు, మెస్లు, ఆహార విక్రయ కేంద్రాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా గవర్నర్పేటలోని రామయ్య మెస్, కోటయ్య మెస్, సుబ్బయ్య మెస్, హవెలి హోటల్ తదితర ఆహార విక్రయ కేంద్రాలను తనిఖీ చేసి ఆహార పదార్థాల నాణ్యత, పరిసరాల పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, వంటగది పరిశుభ్రత, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.నిబంధనలు పాటించని ఆహార విక్రయ కేంద్రాల నిర్వాహకులకు జరిమానాలు విధించారు. అందులో భాగంగా హవేలీ హోటల్



కు 5000 రూపాయల జరిమానా మరియు రామయ్య మెస్సుకు నోటీసులు జారీ చేశారు. ఆహార పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేసి, నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే ప్రజలకు అందించాలని అధికారులు సూచించారు. హోటళ్లు, మెస్లు, టిఫిన్ సెంటర్లు, ఆహార విక్రయ కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా పరిశుభ్రత ప్రమాణాలను పాటించాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై జరిమానాలతో పాటు అవసరమైన తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీల కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్లు సలీం అహ్మద్ , శానిటరీ ఇన్స్పెక్టర్లు, ప్రజారోగ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



# రైజ్ వేదికపై రైజింగ్ ఏఐ
# స్టార్ మహిళలు..

- శిక్షణ పూర్తిచేసుకున్న ఏఐ 4 అష్యూర్ తొలి బ్యాచ్
- 31 మందిలో కొందరికి ఫుల్టైమ్ ఉద్యోగ అవకాశాలు
- మిగిలిన వారికి వర్క్ ఫ్రమ్ హోమ్, ఫ్రీలాన్స్ ఉపాధి
- సత్తా చాటిన మన స్వయం సహాయక సంఘాల మహిళలు
- సర్టిఫికెట్లు, ఆఫర్ లెటర్లు అందజేసిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- ఆరెంజ్ ఎకానమీలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషిచేస్తున్నట్లు వెల్లడి

**(విజయవాడ,మనం బ్యూరో):** గ్రామీణ స్వయం సహాయక సంఘాల మహిళల్లో దాగిఉన్న కళాత్మక ప్రతిభకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను జోడించి, వారిని విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో గుంటుపల్లిలోని రైజ్ కేంద్రంలో ఏఐ 4 అష్యూర్ కార్యక్రమాన్ని ప్రారంభించామని.. దీనిద్వారా తొలి విడతగా 31 మంది విజయవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్నారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం పీ4 స్ఫూర్తితో మార్గదర్శిగా ముందుకొచ్చిన సింటిల్లా డిజిటల్ అకాడమీ సీఈవో కెంబూరు సతీష్ కుమార్ సహకారంతో 45 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిచేసుకున్న 31 మందికి మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి రైజ్ కేంద్రంలో సర్టిఫికెట్లు, ఆఫర్ లెటర్లను అందించే కార్యక్రమం జరిగింది. ఆన్లైన్ విధానంతో పాటు హైదరాబాద్లో ఆఫ్లైన్లో శిక్షణ పూర్తిచేసుకున్న మహిళల్లో నలుగురికి సినిమాటిక్ ఏఐ విభాగంలో హైదరాబాద్లో ఫుల్టైమ్ ఉద్యోగాలు లభించగా మిగిలిన వారికి ఫ్రీలాన్స్, వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు లభించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఏఐ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో మహిళలు సాధిస్తున్న పురోగతిని కలెక్టర్ అభినందిస్తూ, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త లక్ష్యానికి అనుగుణంగా మహిళల్లో నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు రైజ్ ద్వారా నిరంతర చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఏఐ కంటెంట్ క్రియేషన్, ఏఐ ఇమేజ్ జనరేషన్, ఏఐ వీడియో క్రియేషన్, ఏఐ వాయిస్ అండ్ ఆడియో, సోషల్ మీడియా మార్కెటింగ్, ప్రాంప్ట్ ఇంజనీరింగ్ తదితర నైపుణ్యాలను శిక్షణలో నేర్పించడం జరిగిందన్నారు. ఓ అంచనా ప్రకారం ఇలాంటి నైపుణ్యాలు అవసరమైన ఉద్యోగాలకు సంబంధించి లక్షలాది ఖాళీలు ప్రస్తుతం భారత్లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. వీటిని అందిపుచ్చుకోవాలంటే ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలన్నారు. సృజనాత్మకత, ఆలోచనలు, నైపుణ్యాలు, కళలు, డిజిటల్ కంటెంట్ ద్వారా ఆర్థిక విలువను సృష్టించే ఆరెంజ్ ఎకానమీలో ఎన్టీఆర్ జిల్లాను నెం.1గా నిలిపేందుకు చేస్తున్న కృషిలో భాగంగా రైజ్ కేంద్రం ద్వారా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలెక్టరేట్లో ప్రత్యేకంగా కంటెంట్ క్రియేట్ ల్యాబ్ను కూడా అందుబాటులో ఉంచామని.. దీన్ని ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా సమష్టిగా అడుగులు వేస్తున్నామని.. గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ఉప ముఖ్యమంత్రి, గౌరవ ఐటీ శాఖ మంత్రివర్యుల దిశానిర్దేశానికి అనుగుణంగా చొరవ చూపుతున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఇంతమంచి కార్యక్రమంలో భాగస్వాములైన సింటిల్లా డిజిటల్ అకాడమీ సతీష్ కుమార్కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

### ఆశల ఉషోదయానికి సరైన వేదిక రైజ్: కె.సతీష్ కుమార్, సింటిల్లా డిజిటల్ అకాడమీ

గ్రామీణ మహిళల్లో ఉన్న ప్రతిభ, సృజనాత్మకత, ఆలోచనలకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను జోడించి, వాటిని ఉపాధి అవకాశాలను విస్తృతం చేసేందుకు రైజ్ ఎంతగానో దోహదపడుతోందని సింటిల్లా సీఈవో కె.సతీష్ కుమార్ అన్నారు. జీవితంలో ఆశలు ఉదయించడానికి.. వాటిని నెరవేర్చుకునేందుకు ఇది వీలుకల్పిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ వారి ప్రత్యేక చొరవ, నిబద్ధత కార్యక్రమం విజయవంతానికి ముఖ్యకారణమన్నారు. ముఖ్యంగా గ్రామీణ స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏఐ, డిజిటల్ కంటెంట్ క్రియేషన్, బ్రాండింగ్, సోషల్ మీడియా మార్కెటింగ్, డిజైన్, వీడియో ప్రొడక్షన్ వంటి నైపుణ్యాల్లో శిక్షణ అందించడం ద్వారా వారి ఆలోచనలకు కొత్త రూపం, వారి ఉత్పత్తులకు కొత్త మార్కెట్, వారి జీవితాలకు కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, రైజ్ మేనేజర్ బి.తేజస్విని తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ గ్రామాలతోనే స్వర్ణాంధ్ర సాధ్యం

- ప్లాస్టిక్కు దూరంగా.. పరిశుభ్రతకు చేరువగా ముందడుగు వేయాలి
- పరిశుభ్రమైన పరిసరాలతో ఆరోగ్యకర సమాజ నిర్మాణం
- స్వచ్ఛతా ర్యాలీలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ రూరల్, సెప్టెంబర్,08,(మనం న్యూస్):** స్వచ్ఛమైన గ్రామాల నిర్మాణంతోనే స్వర్ణాంధ్ర లక్ష్యం సాకారమవుతుందని.. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా భావించి భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో మంగళవారం జిల్లా పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొని గ్రామంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో ప్రజలు, అధికారులు, సిబ్బందితో కలిసి నడిచారు. స్వచ్ఛతా ర్యాలీలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలి.. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి.. చెత్తను సక్రమంగా నిర్వహించాలి అంటూ సందేశాలు ఇచ్చే ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో ఉత్పత్తి అయ్యే చెత్తను సక్రమంగా వేరుచేసి నిర్వహించడం ద్వారా చెత్త నుంచి సంపదను సృష్టించవచ్చని పేర్కొన్నారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని సందర్శించిన ఆయన, అక్కడ మొక్కలు నాటారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, వ్యర్థాల సేకరణ, వేరు చేయడం, పునర్వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టిసారించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి నుంచే చెత్తను వేరు చేయడం ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా మారుతుందని చెప్పారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా జ్యూట్, క్లాత్ బ్యాగులు వంటి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి పౌరుడి బాధ్యతగా గుర్తించి, గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛమైన గ్రామాలను నిర్మించగలమని కలెక్టర్ తెలిపారు. ఇంటి పరిశుభ్రత నుంచి గ్రామ పరిశుభ్రత.. గ్రామ పరిశుభ్రత నుంచి ఆరోగ్యకరమైన సమాజం.. ఆరోగ్యకరమైన సమాజం నుంచి స్వర్ణాంధ్ర దిశగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీపీవో టి.సీతామహాలక్ష్మి, ఎంపీడీవో శకుంతుల, డీఎల్పీవో రాఘవన్, డిప్యూటీ ఎంపీడీవో మనోజ్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నీటి వృథాను అరికట్టి, లీకేజీలను వెంటనే నివారించాలి

- వేసవి వరకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి
- పింఛన్లకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజి ఆదేశాలు



**మచిలీపట్నం: సెప్టెంబర్ 08,(మనం న్యూస్):** జిల్లాలో వచ్చే వేసవి వరకు తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ, నీటి వృథాకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదన్నారు. మంగళవారం సాయంత్రం నగరంలోని తన క్యాంపు కార్యాలయం నుంచి గ్రామీణ నీటిపారుదల విభాగం, జిల్లా పంచాయతీ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు విభాగం అధికారులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు తదితరులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా తాగునీటి భద్రత, పారిశుద్ధ్యం, పింఛన్ల దరఖాస్తుల ప్రక్రియ తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వచ్చే వేసవి వరకు తాగునీటి వనరులను పొదుపుగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నీటి వనరులకు అవసరమైన మేరకు రీఫిల్లింగ్స్ చేసుకునే విధంగా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. గ్రామీణ తాగునీటి పథకాల నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. గ్రామాల్లోని తాగునీటి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, పంపింగ్, క్లోరినేషన్, ఫిర్యాదులు, నీటి వినియోగానికి సంబంధించిన డిజిటల్ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడైనా ఎస్ఎస్ ట్యాంకులు, ఛానళ్లలో సిల్టేషన్ ఉంటే వెంటనే తొలగించాలని, ఫిల్టర్ బెడ్లు క్లాగ్ అయితే వాటిని శుభ్రం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ వనరులను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఆర్ఓ ప్లాంట్లు నిరంతరం పనిచేసేలా చూడాలని, ప్రైవేట్ నిర్వహణలో ఉన్న ఆర్ఓ ప్లాంట్లను కూడా తనిఖీ చేసి నీటి నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. ఎంపీడీవోలు, డీఎల్డీవోలు, డీఎల్పీవోలు, సంబంధిత అధికారులు ఈ అంశాలను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పింఛన్ల దరఖాస్తుల విషయంలో అర్హత కలిగిన ఒక్క లబ్ధిదారుడు కూడా మిగిలిపోకుండా చూడాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అదే సమయంలో అనర్హులకు పింఛన్లు మంజూరు కాకుండా సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. పింఛన్ దరఖాస్తుల్లో తలెత్తే సాంకేతిక సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్ల ఖాళీల కారణంగా దరఖాస్తుల ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకూడదన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులకు వెంటనే ఇన్చార్జీలను నియమించి అవసరమైన లాగిన్ సౌకర్యాలను కల్పించాలని ఆదేశించారు.పింఛన్లకు సంబంధించిన సందేహాలను ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ సిబ్బంది సంబంధిత అధికారుల ద్వారా వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. సాంకేతిక సమస్యలు లేదా లాగిన్ సమస్యలు ఎదురైతే ఆలస్యం చేయకుండా సమాచారం అందిస్తే తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్లో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, డిపిఓ ఎం ధనలక్ష్మి, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డీఎల్డీవోలు, డీఎల్పీవోలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో..

# జాప్యం వద్దు

**బాధితులకు పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలి**

**సున్నిత ప్రాంతాల్లో కాన్ఫిడెన్స్ బిల్డింగ్ చర్యలు చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

**మచిలీపట్నం: సెప్టెంబర్ 08,(మనం న్యూస్):** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, బాధితులకు చట్టప్రకారం అందాల్సిన పరిహారాన్ని సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. కేసుల పరిష్కారంలో కేవలం ప్రక్రియాపరమైన అంశాల కారణంగా జాప్యం జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, డీఆర్వో కే. శ్రీధర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు షేక్ షాహిద్ బాబు, కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతి, దర్యాప్తు, చార్జిషీట్ల దాఖలు, పరిహారం చెల్లింపులు, పెండింగ్ కేసులు, బాధితుల సమస్యలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.

### 79 మంది బాధితులకు రూ.1.30 కోట్ల పరిహారం మంజూరు

2025 జనవరి 1 నుంచి 2026 ఆగస్టు 31 వరకు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ (పీ.ఓ.ఏ.) చట్టం కింద 79 మంది బాధితులకు సంబంధించిన కేసులు నమోదైనట్లు అధికారులు వివరించారు. బాధితులకు పరిహారం కింద మొత్తం రూ.1,30,33,750 మంజూరైనట్లు తెలిపారు.ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు రూ.86.28 లక్షల బడ్జెట్ విడుదల కాగా, అందులో 44 మంది బాధితులకు రూ.86,10,482 పరిహారం చెల్లించినట్లు అధికారులు వివరించారు. ఇంకా 35 మంది బాధితులకు రూ.44,23,268 పరిహారం చెల్లించాల్సి ఉందని తెలిపారు. పెండింగ్ పరిహారం చెల్లింపుల కోసం అదనపు నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు.2025 జనవరి 1 నుంచి 2026 ఆగస్టు 31 వరకు మండలాల వారీగా నమోదైన కేసుల వివరాలను కూడా సమావేశంలో పరిశీలించారు. బందరు డివిజన్ పరిధిలో 30 కేసులు, 36 మంది బాధితులు, గుడివాడ డివిజన్ పరిధిలో 19 కేసులు, 22 మంది బాధితులు, అదేవిధంగా ఉయ్యూరు డివిజన్ పరిధిలో 17 కేసులు, 21 మంది బాధితులు ఉన్నట్లు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న 35 మంది బాధితులకు పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భవిష్యత్లో పరిహారం చెల్లింపుల్లో జాప్యం లేకుండా అవసరమైన నిధుల కోసం ముందస్తు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తును పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎఫ్ఎస్ఎల్ నివేదికలు, అవసరమైన ధ్రువపత్రాలు, క్యాస్ట్ సర్టిఫికెట్లు తదితర ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. కేసుల నమోదుకు, దర్యాప్తుకు, చార్జిషీట్ల దాఖలుకు సంబంధించి నిర్దేశిత గడువులను అధికారులు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. సున్నిత ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన కుటుంబాలు భయాందోళనలకు గురికాకుండా పోలీసు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం (కాన్ఫిడెన్స్ బిల్డింగ్) చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన ప్రాంతాలను డీఎస్పీ, ఆర్డీఓ, తహసీల్దార్, ఎస్హెచ్ఓలు కలిసి సందర్శించి బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నామని, బాధితుల భద్రతకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. సున్నిత ప్రాంతాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట ముందస్తు చర్యలు చేపడతామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద వచ్చే ఫిర్యాదులపై అధికారులు అత్యంత సున్నితంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే ప్రాథమిక వాస్తవాలను పరిశీలించి, సంఘటన జరిగిన సమయం, సంబంధిత వ్యక్తుల ఉనికి, అందుబాటులో ఉన్న ఆధారాలు, తటస్థ సాక్షుల వివరాలను పరిశీలించాలని ఎస్పీ సూచించారు. నిజమైన కేసుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో సాధారణ స్థానిక వివాదాలను అనవసరంగా పెద్ద సమస్యలుగా మార్చకుండా అధికారులు వివేకంతో వ్యవహరించాలని తెలిపారు. చట్టాన్ని సమర్థంగా అమలు చేయడంతో పాటు ఆయా ప్రాంతాల్లో సామాజిక సామరస్యాన్ని కాపాడటం కూడా ముఖ్యమన్నారు.

### సంచార జీవన విధానం కలిగిన కుటుంబాలకు ప్రభుత్వ సేవలు అందాలి

సంచార జీవన విధానం కారణంగా ఎస్టీ వర్గాలకు చెందిన యానాది కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంశాన్ని కూడా సమావేశంలో చర్చించారు. వారు ఒక ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పరచుకునేలా సంఘ నాయకులు అవసరమైన సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు.అర్హులైన కుటుంబాలకు గృహ వసతి, ఆధార్, రేషన్ కార్డు, పెన్షన్, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఆధార్ కార్డులు లేని లేదా కోల్పోయిన వారికి ప్రత్యేక చర్యల ద్వారా ఆధార్ సేవలు అందించేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిపై సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో మచిలీపట్నం గుడివాడ ఉయ్యూరు ఆర్డీఓలు కే సాంబశివరావు, జి బాలసుబ్రమణ్యం, ఎస్ కరుణ కుమారి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, డీఎస్పీలు ఏ శ్రీనివాసరావు, కే ధర్మేంద్ర, పాల శ్రీనివాస్, ఎస్బీ సీఐ సత్య కిషోర్, కమిటీ సభ్యులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# అక్షరాస్యతలో ప్రథమస్థానమే ధ్యేయం

- ‘అక్షరాంధ్ర’ కార్యక్రమంతో్ౖరాఖీఖజిల్లాను శతశాతం అక్షరాస్యత సాధించిన జిల్లాగా తీర్చిదిద్దుతాం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

**(విజయవాడ,మనం బ్యూరో):** జిల్లాను శతశాతం అక్షరాస్యత సాధించిన జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ, సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడ కె.బి.ఎన్. కళాశాలలో 60వ అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సామూహిక వందేమాతరం గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, అక్షరాస్యత అనేది కేవలం చదవడం, రాయడం నేర్చుకోవడమే కాకుండా వ్యక్తి సామాజిక, ఆర్థిక, సాంకేతిక అభివృద్ధికి కీలకమైన సాధనమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ అక్షరాస్యత అందేలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ‘అక్షరాంధ్ర’ కార్యక్రమంలో భాగంగా 2025-26 సంవత్సరానికి 97,047 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని నిర్దేశించగా, 96,686 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్ది 99 శాతం అక్షరాస్యతను సాధించినట్లు కలెక్టర్ వెల్లడించారు. 2026-27 సంవత్సరానికి సంబంధించి 88,890 మంది నమోదు లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మిగిలిన వారిని కూడా అక్షరాస్యులుగా తీర్చిదిద్ది జిల్లాను శతశాతం అక్షరాస్యత దిశగా తీసుకెళ్లేందుకు నిరంతర కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. అక్షరాస్యత కార్యక్రమాల అమలులో క్షేత్రస్థాయి సిబ్బంది, విద్యాశాఖ, వయోజన విద్యా విభాగం, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, సమాజంలోని వివిధ వర్గాల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని కలెక్టర్ అన్నారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో సాధారణ అక్షరాస్యతతో పాటు డిజిటల్ అక్షరాస్యత కూడా ప్రతి ఒక్కరికీ అవసరమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, డిజిటల్ సేవలు, ఆన్లైన్ లావాదేవీలు, సమాచార సాంకేతికతను సద్వినియోగం చేసుకునేందుకు డిజిటల్ పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒకరు డిజిటల్ పరిజ్ఞానం కలిగి ఉండేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అక్షరాస్యత ప్రాముఖ్యత - ప్రతి ఒక్కరి బాధ్యత అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు, అలాగే డిజిటల్ యుగంలో డిజిటల్ అక్షరాస్యత అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. విజేత విద్యార్థులను అభినందించిన కలెక్టర్, అక్షరాస్యత ప్రాముఖ్యతను సమాజంలో విస్తృతంగా ప్రచారం చేయడంలో విద్యార్థులు కూడా భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ఇతరులు అక్షరాస్యత ఉద్యమ ప్రతిజ్ఞ చేశారు. జిల్లాలో నిరక్షరాస్యులను గుర్తించి, వారికి అక్షరాస్యత అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. చంద్రకళ, ఐసీడీఎస్ పి.డి ఎస్.కె రుక్సానా, వయోజన విద్యాశాఖ డి.డి జి.ప్రభాకర్, ఏ.డి. హాజీ బేగ్, సీడీఓ శ్రీకాంత్, హెచ్ఎం హనుమంతరావు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.ప్రసాదరావు, ఎం.సింగయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ల సమావేశ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



గుంటూరు, సెప్టెంబర్ 8 (మనం ప్రతినిధి) : ఈ నెల 10, 11 తేదీల్లో జరగనున్న జిల్లా కలెక్టర్ ల సమావేశ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ మంగళవారం పరిశీలించారు.జిల్లా కలెక్టర్ ల సమావేశం వెలగపూడిలో రాష్ట్ర సచివాలయంలో జరగనుంది. అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలలో ఎక్కడా లోపాలు లేకుండా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ డైరెక్టర్ మోహన్ రావు, గుంటూరు రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీ రమణి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసిన 'ఉత్తమ ఉపాధ్యాయురాలు' నిచ్చెనకొళ్ల కృష్ణకుమారి

- నిడదవోలు క్యాంపు కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయురాలు కృష్ణకుమారికి మంత్రి కందుల దుర్గేష్ ఘన సత్కారం
- విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయడం అభినందనీయం: మంత్రి కందుల దుర్గేష్



నిడదవోలు,అమరావతి, (మనం ప్రతినిధి): ఈ ఏడాది రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డుకు ఎంపికైన నిడదవోలు మండలం డి.ముప్పవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెకండరీ గ్రేడ్ టీచర్ నిచ్చెనకొళ్ల కృష్ణకుమారిని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం నుండి అవార్డు స్వీకరించిన కృష్ణకువారి మంగళవారం నిడదవోలులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు ప్రభుత్వం ప్రదానం చేసిన జ్ఞాపిక (షీల్డ్)ను, ప్రశంసాపత్రాన్ని మంత్రికి చూపించగా, ఆయన ఆమెను శాలువాతో కప్పి, పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... గడిచిన 24 సంవత్సరాలుగా విద్యా రంగంలో విశేష సేవలు అందిస్తూ, విద్యార్థులతో మమేకం అవుతూ విభిన్న బోధనా శైలితో విధులు నిర్వర్తించిన ప్రతి పాఠశాలలోనూ విద్యా ప్రమాణాల మెరుగుదలకు, విద్యార్థుల సమగ్ర వికాసానికి కృష్ణకుమారి చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. మంత్రి దుర్గేష్ చేతుల మీదుగా సత్కారం పొందడం పట్ల కృష్ణకుమారి తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యతనివ్వాలి

- మంత్రి కందుల దుర్గేష్
- మంత్రి కందుల దుర్గేష్ను కలిసిన తూర్పుగోదావరి జిల్లా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ఎం.యు.వి. మనోహర్....
- ప్రమాదాల నివారణకు ఆర్టీసీ చర్యలు చేపట్టాలని సూచన



రాజమహేంద్రవరం,సెప్టెంబర్, 08, (మనం న్యూస్): రాజమహేంద్రవరంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ను ఏపీఎస్ఆర్టీసీ తూర్పుగోదావరి జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. యు. వి. మనోహర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు మంత్రి దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో రవాణా సేవలపై సమీక్షిస్తూ, ప్రజా రవాణా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రయాణికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మరియు ఆర్టీసీ ద్వారా ప్రజలకు నిరంతరం మెరుగైన సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

## హిందూ సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో రిలేనిరాహార దీక్షలు

- ఓం నమశ్శివాయ అంటూ నినాదాలు హిందూ బంధువులారా...
- కోనేరు పరిరక్షణ కోసం కదలిరండి

నందిగామ,సెప్టెంబర్8(మనం న్యూస్): నందిగామ పట్టణంశుక శ్యామలాంబ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయానికి చెందిన పవిత్ర కోనేరు పుష్కరిణి ఆక్రమణలను వెంటనే తొలగించి, కోనేరు పవిత్రతను కాపాడాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న ఉద్యమంలో భాగంగా సోమవారం నుండి రిలే నిరాహారదీక్ష రెండవ రోజుకి చేరుకుంది మంగళవారం శుక శ్యామలాంబ సమేత రామ లింగేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన సోమేశ్వర స్వామి పుష్కరిణి ( కోనేరు) పై ఆక్రమణల తొలగింపు విషయమై రెవెన్యూ అధికారులజాప్యం పై హిందూ సంఘాలు స్వామివారి ఆలయం వద్ద నిరాహార దీక్ష చేపట్టారు.. కోనేరు ఆక్రమణలు తొలగించి దేవాదాయ శాఖకు ఆ స్థలాన్ని అప్పగించాలని హిందూ ధార్మిక సంఘాలు డిమాండ్ చేశారుకోర్టు దేవస్థానానికి అనుకూలంగా తీర్పు ఇచ్చిన దానిని అమలు పరచకుండా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహించడంతోనిరాహార దీక్షలు చేస్తున్నట్టు హిందూ సంఘ నాయకులు పేర్కొన్నారుఈ పవిత్ర ఉద్యమానికి అయ్యప్ప సేవా సమితి తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారుఅలాగే, అయ్యప్ప సేవా సమితి సభ్యులు ప్రతిరోజూ తమ వంతుగా రిలే నిరాహార దీక్షలో పాల్గొని ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అయ్యప్ప స్వామి భక్తులు, సమితి సభ్యులు, శిష్య బృందం పెద్ద సంఖ్యలో పాల్గొని కోనేరు పుష్కరిణి పరిరక్షణ ఉద్యమానికి మన వంతు సహకారం అందిద్దాంకోనేరు పుష్కరిణిని పరిరక్షించడం ప్రతి హిందువు బాధ్యత.మన ఆలయాల పవిత్రతను కాపాడుకోవడం మనందరి కర్తవ్యం.కావున హైందవ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో ఈ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలపవలసిందిగా మనవి.కోనేరు పరిరక్షణే మా ఆక్రమణల తొలగింపే మా డిమాండ్ ధర్మ పరిరక్షణే మన సంకల్పం.



## పేద ప్రజల వరప్రదాయిని సీఎంఆర్ఎఫ్

- మంత్రి కందుల దుర్గేష్



నిడదవోలు,అమరావతి (మనం న్యూస్): రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడు ఆర్థిక ఇబ్బందుల వల్ల వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. మంగళవారం నిడదవోలు పట్టణంలోని రోటరీ క్లబ్ లో నియోజకవర్గానికి చెందిన 85 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 38,68,041 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీ పత్రాలను మంత్రి దుర్గేష్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ..ఇవాళ 83 మందికి రూ. 33,60,181 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఇద్దరికి రూ. 5,07,860 విలువైన ఎల్వోసీ పత్రాలు అందించామన్నారు. 'నిడదవోలు నియోజకవర్గంలో ఇప్పటివరకు సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ, ప్రత్యేక ఆర్థిక సాయం ద్వారా మొత్తం 1177 మంది బాధితులకు రూ. 8,04,75,867 ఆర్థిక లబ్ధి చేకూర్చాం.'అని మంత్రి కందుల దుర్గేష్ వివరాలు వెల్లడించారు. 'ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. పేద ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. అర్హులైన నిరుపేదలకు ప్రతి 15 రోజులకు ఒకసారి నిరంతర ప్రక్రియగా ఈ ఆర్థిక సాయం అందజేస్తున్నాం.' అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.తీవ్ర అనారోగ్యం, అనుకోని ప్రమాదాలు సంభవించినపుడు నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నం కాకుండా సీఎంఆర్ఎఫ్ భరోసానిస్తోందని, కార్పొరేట్ వైద్యం పేదవాడికి భారం కాకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ సహాయాన్ని అందిస్తోంది అని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. బాధితుల కళ్ళల్లో నిండిన ఆనంద భాష్పాలే... ఈ ప్రభుత్వ పాలనకు నిజమైన ఆశీస్సులు అని అన్నారు. రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.. కేంద్ర సహకారంతో హెల్దీ వెల్దీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ కు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు బాటలు వేస్తున్నారని అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్న కూటమి ప్రభుత్వంలో సహాయం పొందుతున్న ప్రతి లబ్ధిదారు కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. సీఎంఆర్ఎఫ్ పేద ప్రజల వరప్రదాయిని అని, సకాలంలో నిధులు విడుదల చేస్తూ పేదలను ఆదుకుంటున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆపత్కాలంలో తక్షణ ఆర్థిక సాయం అందించి ఆదుకున్నందుకు లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, స్థానిక శాసనసభ్యులు, మంత్రి కందుల దుర్గేష్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సెప్టెంబర్ 7వ తేదీ నుండే కొత్త పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమయిందని మంత్రి దుర్గేష్ అన్నారు.అర్హులైన పేదలకు విభాగాల వారీగా వితంతు, వృద్ధాప్య, దివ్యాంగుల పెన్షన్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని యజ్ఞంలా తీసుకొని పేద ప్రజలకు అందుబాటులో ఉండి నూతన పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియ దిగ్విజయంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.త్వరలోనే ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ ను సూపర్ సక్సెస్ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఐటీ కంపెనీల ఏర్పాటు, పర్యాటక రంగ అభివృద్ధి, అమరావతి రాజధాని పునర్నిర్మాణం పనులను వేగవంతం చేశామన్నారు.పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీళ్లు అందించడంతో పాటు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ప్రకాశం జిల్లాకు నీరందించాం. రాబోయే రోజుల్లో ఉత్తరాంధ్రకు నీరు అందించేందుకు చర్యలు వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు.తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, సామాన్య మనిషి దైనందిన జీవితానికి అవసరమైన ప్రతి సదుపాయాన్ని సమకూరుస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని కొనియాడారు.ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్, ఇతర ఆర్థిక సహాయ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని మంత్రి దుర్గేష్ సూచించారు.

## డివైడర్ ఏర్పాటు చేయాలంటూ డాలర్స్ కాలనీ వాసుల ఆందోళన



జగ్గయ్యపేట సెప్టెంబర్ 8 మనం న్యూస్: జగ్గయ్యపేటలోని డాలర్స్ కాలనీ వాసులు రోడ్డుపై ధర్నాకు దిగారు. కొత్తగా నిర్మిస్తున్న రోడ్డు డివైడర్ తమ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందంటూ ఆందోళన చేపట్టారు. డాలర్స్ కాలనీకి వెళ్లాలంటే చాలా దూరం వెళ్లి యూటర్న్ తీసుకుని రావాల్సి వస్తోందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ కాలనీకి సమీపంలో డివైడర్ కటింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ అండ్ బీ డీఈ పరశురాం సంఘటనా స్థలానికి వచ్చి తమ సమస్యకు స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించబోమని భీష్మించుకుని కూర్చున్నారు. తమ సమస్యపై ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) హామీ ఇచ్చారని, దాని మేరకు డివైడర్ కటింగ్ ఇవ్వాల్సిందేనని కాలనీ వాసులు స్పష్టం చేశారు. ఈ విషయంలో ఆర్ అండ్ బీ డీఈ నిర్లక్ష్య వైఖరిని ఆందోళనకారులు తీవ్రంగా ఎండగట్టారు. రేపటిలోగా సమస్య పరిష్కరించకపోతే కుటుంబాలతో సహా రోడ్డెక్కుతామని హెచ్చరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు వైసీపీ శ్రేణులు సమాయత్తం కావాలి

- **జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్**
- **కూటమి ప్రభుత్వ అరాచకాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు**
- **మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు**
- **పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఐడీ కార్డులను పంపిణీ చేసిన దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు**



నందిగామ,సెప్టెంబర్ 8(మనం న్యూస్): నందిగామ పట్టణం లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, పరిశీలకులు అవుతు శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. ముందుగా చంద్రబాబు రెండేళ్ల పాలనను నిరసిస్తూ 'వెన్నుపోటు పార్టీ - వెన్నుపోటు పాలన' పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలుగా కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా అరాచక పాలన సాగిస్తోందని, దీనిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నాయని గ్రహించిన కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు పట్టించుకోని సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ఇప్పుడు హడావుడిగా ప్రారంభిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, ఎన్నికల సమయంలో తగిన సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్సీపీ పోరాటం కొనసాగుతుంది. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచే ప్రశ్నిస్తోందని, కానీ ప్రభుత్వం వాస్తవాలను అంగీకరించకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని నాయకులు మండిపడ్డారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా, నిరుద్యోగ సమస్యను పట్టించుకోకుండా మాటలతో కాలం వెళ్లదీస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

### ఐదు అంశాలతో పార్టీ సంస్థాగత కార్యాచరణ

స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ సంస్థాగత సమావేశాలు, ఇంటింటా ప్రచారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు నాయకులు తెలిపారు.పార్టీ కార్యక్రమాల్లో ప్రధానంగా ఐదు అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు.1. చంద్రబాబు పాలన వైఫల్యాలను ప్రజలకు వివరించడం.2. వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమం, సంస్కరణలు, ప్రజలకు చేసిన మేలును వివరించడం.. క్యాడర్ను మోటివేట్ చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం చేయడం.. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ.. మండల, గ్రామ, వార్డు స్థాయిలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం. సెప్టెంబర్ 5 నుంచి 22 వరకు సంస్థాగత సమావేశాలు నిర్వహించడంతో పాటు, సెప్టెంబర్ 12 నుంచి 22 వరకు మండల, వార్డు స్థాయి సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల్లో గ్రామ, వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారు.సెప్టెంబర్ 23 నుంచి ఇంటింటా ప్రచారం ప్రారంభించి, గ్రామ, వార్డు స్థాయి నాయకులు, విలేజ్ కమిటీ సభ్యులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మమేకమవుతారని తెలిపారు. ఈ సందర్భంగా వెన్నుపోటు పార్టీ.. వెన్నుపోటు పాలన' బుక్లెట్ను ప్రజలకు అందజేయనున్నట్లు వెల్లడించారు.

### నందిగామలో వైఎస్సార్సీపీ జెండా ఎగరడం ఖాయం

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నందిగామ లో వైఎస్సార్సీపీ జెండా ఎగరడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీలోనూ వైఎస్సార్సీపీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు వైఎస్సార్సీపీ సిద్ధంగా ఉందని, నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలకు జరిగిన మేలును వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించి పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. నందిగామలో మున్సిపల్ ఎన్నికలైనా, గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలైనా.. వైఎస్సార్సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ పై వైసీపీ ఆరోపణలు నిరాధారం

- **నారా లోకేష్ బాబు భయంతోనే డీఎస్సీ పై జగన్మోహన్ రెడ్డి అండ్ కో కంపెనీ అసత్య ప్రచారం: వీరంకి వీరాస్వామి**



నందిగామ,సెప్టెంబర్ 8(మనం న్యూస్): ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం నందిగామ మండలం కంచల గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పత్రికా విలేకరుల సోదరులతో మాట్లాడుతూ మెగా డీఎస్సీతో 16 వేల కుటుంబాలు వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం పై వైసీపీ నిరాధార ఆరోపణలు చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు వీరంకి వీరాస్వామి మండిపడ్డారు. మెగా డీఎస్సీని నీ అడ్డుకునేందుకు కోర్టులో కేసు వేసి విఫలమైన వైసీపీ ఇప్పుడు ఉద్యోగాలు పొందిన యువత ఆనందాన్ని కూడా ఓర్వలేక నిరాహార దీక్షల పేరుతో రాజకీయ డ్రామాలు చేస్తుందని వీరాస్వామి విమర్శించారు. అసలు వారు ఏ ఉద్దేశంతో మాట్లాడుతున్నారో- ప్రజలకు కూడా అర్థం కావడం లేదని ఎద్దేవ చేశారు.డీఎస్సీ ద్వారా 16,000 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు పంపించామని సంతోషంగా ప్రభుత్వ పాఠశాలలో నిధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. డీఎస్సీ ప్రక్రియను అడ్డుకోవడానికి వైసిపి నేతలు కోర్టులో కేసులు వేసిన ఎదురు దెబ్బ తగిలిందని గుర్తు చేశారు. ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజకీయంగా ఎదుగుదలను చూసి ఓర్వలేక పోతున్నారని, లోకేష్ అంటే వైసీపీ నాయకులకు భయం పుడుతుందని, వీరాస్వామి ఘాటుగా విమర్శించారు. ప్రజల సమస్యలపై పోరాడాల్సిన ప్రతిపక్షం రాజకీయ లబ్ధి కోసం నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ఇలాంటి దిగజారుడు రాజకీయాలను ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెబుతారని వీరాస్వామి స్పష్టం చేశారు.

# మెగా డీఎస్సీపై వైసీపీ దుష్ప్రచారం




- **కూటమి ప్రభుత్వ పారదర్శకతకు తిరుగులేదు**
- **148 రోజుల్లో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ**
- **మెరిట్ ఆధారంగానే నియామకాలు**
- **ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

మంగళగిరి,సెప్టెంబర్ 8(మనం న్యూస్): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతకు అండగా నిలిచిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సంతకంతోనే మెగా డీఎస్సీకి శ్రీకారం చుట్టారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. మంగళగిరిలోని జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆమె మాట్లాడారు.కేవలం 148 రోజుల్లోనే 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో అత్యంత పారదర్శకంగా పూర్తి చేశామని ఆమె తెలిపారు. దేశంలోనే అరుదైన రీతిలో రికార్డు సమయంలో మెగా డీఎస్సీని నిర్వహించి, ఎక్కడా ఒక్క పొరపాటుకు కూడా తావులేకుండా మెరిట్ ఆధారంగా ఉద్యోగాలను అందించామని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం వైసీపీకి ఇష్టం లేదని తంగిరాల సౌమ్య విమర్శించారు. మెగా డీఎస్సీ ప్రక్రియను అడ్డుకునేందుకు వైసీపీ ఏకంగా 335 పిటిషన్లు దాఖలు చేయించి, కోర్టుల ద్వారా నియామకాలను నిలిపివేయాలని ప్రయత్నించిందని ఆరోపించారు.వైసీపీ ఎమ్మెల్సీ దాఖలు చేసిన పిల్పై హైకోర్టు తీవ్రంగా స్పందించిందని, స్పోర్ట్స్ కోటా పేరుతో రాజకీయ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. నిజంగా బాధితులుగా ఉన్న అభ్యర్థులు నేరుగా కోర్టుకు ఎందుకు రావడం లేదని హైకోర్టు ప్రశ్నించిందని తెలిపారు. వైసీపీ చేస్తున్న ఆరోపణలకు సరైన ఆధారాలు లేవని ఆమె అన్నారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివి మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన వేలది మంది నిరుద్యోగులు, వారి తల్లిదండ్రుల కష్టాన్ని వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారం అవమానించేలా ఉందని తంగిరాల సౌమ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్ల పాలనలో 'జాబ్ క్యాలెండర్' పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్రెడ్డి, కూటమి ప్రభుత్వం కేవలం 148 రోజుల్లోనే రికార్డు స్థాయిలో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేయడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు.

### దాచిపెట్టే సంస్కృతి కాదు.. బహిరంగ పాలన

కూటమి ప్రభుత్వం ప్రతి అంశంలో పారదర్శకత, జవాబుదారీతనానికే అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే సౌమ్య స్పష్టం చేశారు. జీవోలను దాచిపెట్టడం, ప్రజలకు సమాచారాన్ని అందుబాటులో ఉంచకుండా గోప్యంగా వ్యవహరించే గత ప్రభుత్వ సంస్కృతికి కూటమి ప్రభుత్వం పూర్తిగా భిన్నమని అన్నారు. ప్రజలకు సంబంధించిన ప్రతి నిర్ణయం, ప్రతి ప్రభుత్వ ప్రక్రియను బహిరంగంగా ఉంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మెగా డీఎస్సీకి సంబంధించిన నోటిఫికేషన్ నుంచి మెరిట్ జాబితాలు, ఆన్సర్ కీలు, గ్రీవెన్స్ పరిష్కార విధానం, ఎంపిక ప్రక్రియ వరకు అన్ని వివరాలను అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉంచామని చెప్పారు. నిరుద్యోగుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయకుండా, ఆధారాలు లేని ఆరోపణలకు స్వస్తి చెప్పాలని వైసీపీకి తంగిరాల సౌమ్య హితవు పలికారు. కష్టపడి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల భయంతోనే వైసీపీ ఇంచార్జీ తన్నీరు నాగేశ్వరరావు పబ్లిసిటీ డ్రామాలు చేస్తున్నరు



జగ్గయ్యపేట సెప్టెంబర్ 8 మనం న్యూస్: జగ్గయ్యపేటలో వైసీపీ ఇంచార్జీ తన్నీరు నాగేశ్వరరావు ఇకనైనా ప్రచార యావను వీడి వాస్తవ రాజకీయాలపై దృష్టి సారించాలని జనసేన నాయకులు అన్నారు. మంగళవారం సాయంత్రం మున్సిపల్ వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్ కొలగాని రాము, జిల్లా పార్టీ సంయుక్త కార్యదర్శి ఈమని కిశోర్ కుమార్, నాయకులు అవాల భవాని ప్రసాద్, మేడూరి వెంకటాద్రి తదితరులు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నేతలు మాట్లాడుతూ తమ పార్టీలోనే ఉన్న నేతలను తిరిగి వైసీపీలోకి చేరినట్లుగా చూపిస్తూ జనసేనకు షాక్ అంటూ ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన్నీరు నాగేశ్వరరావు నీకు రాజకీయ భిక్ష పెట్టింది సామినేని ఉదయభాను కాదా ?, నాడు వైఎస్ఆర్ పార్టీలో ఉదయభాను కి వెన్నుపోటు పొడిస్తే, మీరు కూడా ఆయనకు వెన్నుపోటు పొడిచిన మాట వాస్తవమా ? కాదా ? అని ప్రశ్నించారు. ఎక్కడి నుండో వచ్చిన మీకు కౌన్సిలర్, మున్సిపల్ ఛైర్మన్ , జిల్లాలోనే పెద్దన కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ ను చేసిన ఘనత ఉదయభాను దే కానీ వైఎస్ఆర్సిపి కాదనీ గుర్తు చేశారు. అలాగే, ఈ రోజు చిలకల్లు గ్రామానికి చెందిన కొంతమంది కాపు సామాజికవర్గ నాయకులు, ఇతర వ్యక్తులు వైసీపీకి చెందినవారేనని, వారు గతంలో జనసేన పార్టీలో చేరడం గానీ, జనసేన సభ్యత్వం తీసుకోవడం గానీ జరగలేదని జనసేన నాయకులు, కార్యకర్తలు తెలిపారు. అలాంటి వారిని తిరిగి వైసీపీలో చేర్చుకున్నట్లు చూపించి, దానికి జనసేనను ముడిపెట్టి ప్రచారం చేయడం కేవలం వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసమేనని వారు విమర్శించారు. వైసీపీలో నెలకొన్న అంతర్గత విభేదాలు, అసంతృప్తులను చక్కదిద్దుకుని తన ఇంచార్జీ పదవిని కాపాడుకునేందుకే ఇలాంటి ప్రచార కార్యక్రమాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల తీర్పును ఎదుర్కొనేందుకు సిద్ధం కావాల్సిన సమయంలో.. ప్రచార ఆర్భాటాలతో రాజకీయ బలం ఉందని చూపించుకోవడం వల్ల ప్రయోజనం లేదని జనసేన నాయకులు స్పష్టం చేశారు. జగ్గయ్యపేటలో జనసేన బలంగా ఉందని, ప్రజల మద్దతు తమకే ఉందని పేర్కొంటూ, వైసీపీ నేతలు ఇకనైనా తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

## పెట్రోల్ బంక్ సిబ్బందిపై దాడి, నగదు అపహరణ



**కంచికచర్ల సెప్టెంబర్ 8(మనం న్యూస్):** పెట్రోల్ బంక్ సిబ్బందిపై కారులో వచ్చి దాడి చేసిన గుర్తు తెలియని వ్యక్తులు.కంచికచర్ల మండలం పరిటాల గ్రామ శివారు ప్రాంత జాతీయ రహదారి 65 ప్రక్కన ఉన్న హెచ్ పీ పెట్రోల్ బంక్ లో పనిచేసే యువకుడు.సయ్యద్ హరిఫ్ (30) సంవత్సరాలు. సయ్యద్ హరిఫ్ ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ గ్రామానికి చెందిన వాడిగా గుర్తింపు. గాయాలు పాలైనా సయ్యద్ హరిఫ్ కార్డు స్త్వైప్ చేస్తానని చెప్పి సయ్యద్ హరిఫ్ దగ్గర ఉన్న డబ్బులు తీసుకుని పారిపోతూ అతని పై దాడి చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కంచికచర్ల పోలీసులు.

# పత్రికా స్వేచ్ఛను కాపాడాలి



▶▶ **రిపోర్టర్లను తక్షణమే విడుదల చేయాలి**

**మంగళగిరి, సెప్టెంబర్ 8, మనం న్యూస్:** వార్తా కథనం ప్రసారం చేసిన వ్యవహారంలో అరెస్ట్ చేసిన నంద్యాల ఐ న్యూస్ రిపోర్టర్లను తక్షణమే విడుదల చేసి పత్రికా స్వేచ్ఛను కాపాడాలని మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళగిరి పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అక్కడి నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి మంగళగిరి తహశీల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ నంద్యాల ప్రాంతానికి చెందిన ఐన్యూస్ రిపోర్టర్లను అర్ధరాత్రి సమయంలో ముందస్తు నోటీసు లేకుండా పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రసారమైన వార్తలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధమైన మార్గాలను ఆశ్రయించాలే తప్ప అర్ధరాత్రి జర్నలిస్టు లను అరెస్ట్ చేయడం సరికాదని అన్నారు. జర్నలిస్టులపై నమోదు అయిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన రిపోర్టర్లను ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి జర్నలిస్టులు సతీష్, సురేష్, గుప్తా, సాయి ,ధీరజ్ శ్యాము, బబ్లూ , రాంబాబు,రాజు, సిరిబాబు, అన్వర్, కిషోర్, , వెంకటేష్, భాస్కర్, చిన్ని తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## విలియంపేటలో వైసిపి గడప గడపకు ప్రజా పోరుబాట

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 8 మనం న్యూస్:** జగ్గయ్యపేట పట్టణం 14వ వార్డు విలియంపేటలో నిర్వహించిన గడపగడపకు ప్రజా పోరుబాట మంగళవారం సాయంత్రం జరుగు కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో ప్రధానంగా బోర్డు సెంటర్ పరిసరాల్లో డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సమస్య, వీధి దీపాల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ప్రజలు తన్నీరు నాగేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. అలాగే సి.ఎస్.ఐ. సెంటర్ రోడ్లు, పారిశుద్ధ్య వ్యవస్థ కూడా అధ్వాన్నంగా ఉన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా డ్రైనేజీలు, మంచినీరు, వీధి దీపాలు వంటి కనీస మౌలిక వసతుల విషయంలో కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఆందోళనకరమన్నారు. సి.ఎస్.ఐ. సెంటర్ ప్రాంతంలో రోడ్లు, పారిశుద్ధ్య పరిస్థితి మరీ ఘోరంగా ఉందని, ప్రజల ఆరోగ్యం మరియు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నా సంబంధిత అధికారులు, పాలకులు స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం వైఎస్ఆర్ సీపీ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం మరియు అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పటాన్ ఫిరోజ్ ఖాన్, 14 వ వార్డు అధ్యక్షులు ఉప్పెల్లి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



# అమరావతిలో స్పీడ్‌కు బ్రేక్.. నిబంధనలకు చెక్



▶▶ **రాయపూడి జంక్షన్‌లో విస్తృతంగా వాహనాల తనిఖీలు**

▶▶ **అనుమతులు లేని, ఓవర్లోడ్ వాహనాలపై చలానాలు**

▶▶ **అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలకు హెచ్చరిక**

**గుంటూరు అమరావతి: సెప్టెంబర్ 8 (మనం న్యూస్ ప్రతినిధి):** అమరావతి ప్రాంతంలో వరుసగా చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో తుళ్లూరు ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్న అతివేగం, ఓవర్లోడింగ్, అనుమతులు లేకుండా వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించారు. మంగళవారం రాయపూడి జంక్షన్ వద్ద సీఐలు కోటేశ్వరరావు,క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. జంక్షన్ మీదుగా రాకపోకలు సాగిస్తున్న వాహనాలను ఆపి వాహన పత్రాలు, అనుమతులు,లోడ్ పరిమితి తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో అనుమతులు లేకుండా తిరుగుతున్న వాహనాలతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా ఓవర్లోడ్తో ప్రయాణిస్తున్న వాహనాలను గుర్తించి చలానాలు విధించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వాహనదారులపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని పోలీసులు స్పష్టం చేశారు.అతివేగ వాహనదారులకు హెచ్చరిక.అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమయ్యే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. రహదారిపై ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే విధంగా నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్పై కఠిన చర్యలు.మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని, డ్రంక్ అండ్ డ్రైవ్కు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. మద్యం సేవించిన వారు వాహనం నడపకుండా ప్రత్యామ్నాయ రవాణా మార్గాలను వినియోగించాలని సూచించారు. అమరావతి ప్రాంతంలో భారీ వాహనాల రాకపోకలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ నిబంధనల అమలును మరింత కట్టుదిట్టం చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా వాహన తనిఖీలు,నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై చట్టపరమైన చర్యలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో తుళ్లూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాయకత్వానికి కొత్త దిశ చూపిన టీడీపీ కాన్క్లేవ్

▶▶ **ప్రజలకు మరింత చేరువయ్యే మార్గాలపై విస్తృత చర్చ**

▶▶ **ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

**గుంటూరు సెప్టెంబర్ : 8 (మన న్యూస్ ప్రతినిధి)** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో రెండు రోజుల పాటు నిర్వహించిన 'టీడీపీ లీడర్షిప్ ట్రైనింగ్ కాన్క్లేవ్' నాయకత్వానికి కొత్త దిశ చూపించిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం, ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడం వంటి అంశాల్లో ఈ కాన్క్లేవ్ ఎంతో దోహదపడిందన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు,ప్రజా సమస్యల పరిష్కారానికి చేపడుతున్న చర్యలు, మహిళా సాధికారత, ప్రజా గ్రీవెన్స్ నిర్వహణ, ఇంటింటికి ప్రభుత్వం కార్యక్రమాల అనుభవాలను ఇతర నాయకులతో పంచుకున్నట్లు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే నాయకత్వమే తెలుగుదేశం పార్టీ ప్రత్యేకత అని పేర్కొన్నారు.అలాగే పార్టీ సంస్థాగత బలోపేతం,బూత్ స్థాయి కమిటీల బలోపేతం, యువత , మహిళలను రాజకీయాల్లో మరింత భాగస్వాములను చేయడం, సోషల్ మీడియా వేదికల ద్వారా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం,కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించడం వంటి అంశాలపై జరిగిన చర్చలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని గళ్ళా మాధవి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిస్తున్న విజన్, నారా లోకేష్ అందిస్తున్న ఆధునిక నాయకత్వ మార్గదర్శకత్వంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర- 2047 లక్ష్య సాధనలో ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని కాన్క్లేవ్లో పిలుపునిచ్చారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.



# రెండో రోజు టీడీపీ లీడర్షిప్ కాంక్లేవ్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా.బూర్ల రామాంజనేయులు

**గుంటూరు సెప్టెంబర్ : 8 (మనం న్యూస్ ప్రతినిధి)** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న లీడర్షిప్ కాంక్లేవ్ రెండో రోజు కార్యక్రమాల్లో ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు.పార్టీ అధినేత,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్గదర్శకత్వంలో నిర్వహిస్తున్న ఈ కాంక్లేవ్లో పార్టీ నాయకత్వం,సంస్థాగత బలోపేతం,ప్రజా సమస్యల పరిష్కారం,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లడం వంటి అంశాలపై జరిగిన చర్చల్లో ఎమ్మెల్యే భాగస్వాములయ్యారు.రెండో రోజు కాంక్లేవ్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం,ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడం,రానున్న రోజుల్లో పార్టీని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే అంశాలపై నాయకులకు దిశానిర్దేశం జరిగింది.అధినేత నారా చంద్రబాబు నాయుడు, నాయకత్వంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే రామాంజనేయులు తెలిపారు.



# తెనాలి రూరల్ పోలీసుల నిఘాతో భారీ గంజాయి విక్రయ, వినియోగ ముఠా గుట్టురట్టు



- 9 మంది నిందితుల అరెస్ట్
- 1.3 కేజీల గంజాయి స్వాధీనం

**గుంటూరు తెనాలి సెప్టెంబర్ : 8 (మనం న్యూస్ ప్రతినిధి)** గుంటూరు జిల్లా ఎస్పీవకుల్ జిందాల్ ఆదేశాలతో తెనాలి డిఎస్పి గారి ఆధ్వర్యంలో తెనాలి రూరల్ పోలీసుల సమర్థవంతమైన నిఘా,పక్కా సమాచార సేకరణతో అక్రమంగా గంజాయిని కొనుగోలు, విక్రయాలు మరియు వినియోగానికి పాల్పడుతున్న 9 మంది నిందితుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి వివిధ ప్యాకెట్లలో ఉన్న మొత్తం 1 కేజీ 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.తెనాలి డిప్యూటీ తహశీల్దార్ మరియు రెవెన్యూ అధికారుల సమక్షంలో పోలీసులు ఈ ప్రత్యేక దాడులు నిర్వహించారు. మొదటి దశ అరెస్ట్ - నందివెలుగు జంక్షన్ 07.09.2026 సాయంత్రం 6.00 గంటలకు, తెనాలి మండలంలోని నందివెలుగు జంక్షన్ వద్ద బ్రిడ్జి కింద గంజాయి విక్రయాలు, సేవనం జరుగుతున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. ఈ సమాచారంతో తెనాలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఖీఓ. నాయబ్ రసూల్, ఎస్.ఐ ఓ. ఆనంద్, తెనాలి డిప్యూటీ తహశీల్దార్ శ్రీ ఇఖి ప్రసాద్, ఘఖ్లు గుంపెన నాగరాజు, కొత్త జార్జి థామస్ సమక్షంలో పోలీసులు దాడి నిర్వహించారు.దాడిలో గంజాయి సేవిస్తూ, విక్రయిస్తున్న అ1 నుంచి అ5, అ8, అ9 వరకు మొత్తం 7 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. రెండో దశ అరెస్ట్ - గుంటూరు సప్లయర్లు అరెస్ట్ చేసిన నిందితులను విచారించగా, గంజాయిని గుంటూరుకు చెందిన వ్యక్తుల ద్వారా కొనుగోలు చేసి తెప్పిస్తున్నట్లు పోలీసులకు సమాచారం వెల్లడించారు. నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు 08.09.2026 ఉదయం 06.00 గంటలకు గుంటూరు టౌన్లోని చుట్టుగుంట ప్రాంతంలో పోలీసులు దాడి నిర్వహించి ప్రధాన సప్లయర్లు అయిన అ6, అ7 నిందితులను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన నిందితుల వివరాలు ఇట్రూా.200/2026 తెనాలి రూరల్ పీస్. 1. అ1 - షేక్ అబ్దుల్ కరీమ్ (27), కొల్లిపర గంజాయి కొనుగోలు, విక్రయం మరియు వినియోగం. 2. అ2 - అమీరే ఆనంద్ కిషోర్ చోటు (25), కొల్లిపర గంజాయి కొనుగోలు, విక్రయం మరియు వినియోగం. 3. అ3 - షేక్ సాధిక్ (19), తెనాలి గంజాయి కొనుగోలు, విక్రయం మరియు వినియోగం. 4. అ4 - కోలా రత్న రాజు (25), తెనాలి గంజాయి కొనుగోలు, విక్రయం మరియు వినియోగం.5. అ5 - దేవరకొండ మను శివ శంకర్ బబ్లూ (22), తెనాలి గంజాయి కొనుగోలు, విక్రయం మరియు వినియోగం. 6. అ6 - ఆరేటి నవీన్ (28), చుట్టుగుంట, గుంటూరు గంజాయి కొనుగోలు, విక్రయం మరియు వినియోగం.7. అ7 - షేక్ షఫీ (40), శ్రీనివాసరావుపేట, గుంటూరు ప్రధాన గంజాయి హోల్సేల్ సప్లయర్.8. అ8 - బత్తెన అజయ్ కుమార్ (25), నందులపేట, తెనాలి గంజాయి వినియోగదారుడు.9. అ9 - రెడ్డి సాయి కుమార్ (32), నాజర్పేట, తెనాలి గంజాయి వినియోగదారుడు.స్వాధీనం చేసుకున్న సొత్తు.నిందితుల వద్ద నుండి వివిధ ప్యాకెట్లలో ఉన్న మొత్తం 1 కేజీ 300 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితుల నేర చరిత్ర=8అ1 - షేక్ అబ్దుల్ కరీమ్:కొల్లిపర పోలీస్ స్టేషన్లో మొత్తం 3 కేసులు ఉన్నాయి. వీటిలో 2ఞ్యాఖి కేసులు, ఒక ఇఝ్ఘ ృటజ్ఞీజుజ్ఞీజ కేసు ఉన్నాయి. కొల్లిపర పోలీస్ స్టేషన్లో ఖిఱఖ్ఛ్చిట్టి ఖిజ్ఙ్బి ఉంది.=9అ2 - అమీరే ఆనంద్ కిషోర్ చోటు:కొల్లిపర, మంగళగిరి, పెదకాకాని, కొల్లూరు, తాడేపల్లి, భట్టిప్రోలు, తెనాలి రూరల్, తెనాలి ఐఐఐ టౌన్ మరియు విజయవాడ పోలీస్ స్టేషన్ల పరిధిలో 25కు పైగా బైక్ దొంగతనం కేసులు, ఒక ఞ్యాఖి కేసు కలిపి మొత్తం 26 కేసులు ఉన్నాయి. కొల్లిపర పోలీస్ స్టేషన్లో ఖిఱఖ్ఛ్చిట్టి ఖిజ్ఙ్బి ఉంది.=8అ4 - కోలా రత్న రాజు:పొన్నూరు, చేబ్రోలు, తెనాలి ఐ టౌన్, తెనాలి ఐఐ టౌన్, తెనాలి రూరల్, తెనాలి ఐఐఐ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 17 దొంగతనం కేసులు ఉన్నాయి.అ5 - దేవరకొండ మను శివ శంకర్ బబ్లూ: తెనాలి ఐఐ టౌన్, తెనాలి రూరల్, తెనాలి ఐఐఐ టౌన్ పోలీస్ స్టేషన్లలో 3ఞ్యాఖి కేసులు ఉన్నాయి. తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్లో ఖిఱఖ్ఛ్చిట్టి ఖిజ్ఙ్బి ఉంది.అ6 - ఆరేటి నవీన్:కొల్లిపర, చేబ్రోలు, కొల్లూరు, తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 4 దొంగతనం కేసులు ఉన్నాయి.అ7 - షేక్ షఫీ:నగరంపాలెం, ఆరండల్పేట, నల్లపాడు పోలీస్ స్టేషన్ల పరిధిలో 7 కేసులు ఉన్నాయి. వీటిలో 3ఞ్యాఖి కేసులు, ఒక అటఝుట కేసు, ఒక హత్య కేసు, రెండు ఏట్టు కేసులు ఉన్నాయి. నగరంపాలెం పోలీస్ స్టేషన్లో ఖౌరీఛీడఖిజ్ఙ్బి ఉంది.చట్టపరమైన చర్యలునిందితులపైఞ్యాఖి అఛ్టి-1985 ప్రకారం తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్ ఇట్రూా.200/2026ఖ/ట8(ఛి) ట/రీ 20(ఛ)(జీజీ)(ఆ) మరియు 8(ఛి) ట/రీ 20(ఛ)(జీజీ)(అ) కింద కేసులు నమోదు చేశారు. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి, చట్ట ప్రకారం రిమాండ్కు తరలించారు.పోలీసు అధికారులను అభినందించిన తెనాలి డీఎస్పీ?సమాచారం అందిన వెంటనే సకాలంలో స్పందించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడంలో సమర్థవంతంగా పనిచేసిన తెనాలి రూరల్ సిఐ షేక్. నాయబ్ రసూల్.ఎస్సై కె. ఆనంద్,కొల్లిపర ఎస్సై ఎన్ సి. ప్రసాద్, మరియు పోలీస్ సిబ్బందిని తెనాలి డీఎస్పీ బి. జనార్ధనరావు అభినందించారు.ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి.గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, నిల్వ మరియు వినియోగానికి పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఎవరైనా గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తమ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# హోటళ్లు, రెస్టారెంట్లలో నిబంధనలు పాటించకుంటే ట్రేడ్ లైసెన్సులు రద్దు



**గుంటూరు నగర పాలక సంస్థ సెప్టెంబర్ : 8 (మనం న్యూస్ ప్రతినిధి ) :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని హోటళ్లు, రెస్టారెంట్లు ప్రజారోగ్య దృష్ట్యా నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పరిశుభ్రత, నాణ్యత పాటిస్తూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించవద్దని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లోని హోటల్స్, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,గుంటూరు ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని నగరంలోని వ్యాపార సముదాయాలు, ప్రధాన రహదారుల్లోని ఆహార విక్రయ కేంద్రాలు,వంటగదుల పరిశుభ్రతను ప్రజారోగ్య అధికారులు పరిశీలించారన్నారు.ఆహార పదార్థాల తయారీ,నాణ్యత, తాగునీటి సౌకర్యాలు,వ్యర్థాల నిర్వహణ సరిగ్గా లేని కేంద్రాలను గుర్తిస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.హోటల్స్ యాజమాన్యాలు నిర్ణీత పరిశుభ్రత,ప్రజారోగ్య నిబంధనలు పాటించాలని, లేకుంటే చట్టప్రకారం చర్యలతోపాటు,ట్రేడ్ లైసెన్స్ లు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.హోటళ్లలో వాడిన కప్పులు,గ్లాసులు, ప్లేట్లను కేవలం నీళ్లతో కడగడం వల్ల రోగక్రిములు వ్యాపించే ప్రమాదం ఉన్నందున ఎప్పటికప్పుడు మరుగుతున్న నీటిలో స్టెరిలైజేషన్ సెట్ ఉపయోగించి శుభ్రం చేయాలన్నారు.తాగునీటి పాత్రలపై మూతలు లేకపోవడం,పంపులు అమర్చక జగ్గులు ముంచడం వలన నీరు కలుషితమవుతుందని, తప్పనిసరిగా రక్షిత మంచినీటినే వాడాలని, పాత్రలపై మూతలు ఉంచి పంపులు అమర్చాలని ఆదేశించారు.నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని ఆదేశించారు.ప్రజారోగ్య అధికారులు ప్రస్తుతం తనిఖీలు చేసి నోటీసులు అందిస్తున్నారని,నోటీసు అందిన 7 రోజులలోగా పేర్కొన్న లోపాలను సవరించుకొని,నగరపాలక సంస్థకు తెలియజేయాలని, లేనిపక్షంలో చట్టప్రకారం ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయడంతోపాటు, అపరాధ రుసుం కూడా విధిస్తామని స్పష్టం చేశారు.

# ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పెన్షన్ పథకం అర్హులందరికీ ఆన్లైన్ లో నమోదు చేస్తున్నాం

**హనుమాన్జంక్షన్, సెప్టెంబర్ 08 ( మనం న్యూస్ ):**సామాజిక పింఛను ద్వారా లబ్ధి పొందేందుకు కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించడంతో దర్ఖాస్తు దారులు స్వర్ణ గ్రామ సచివాలయాల వద్దబారులు తీరుతున్నారు. సోమవారం నుంచి నూతన పింఛన్లకు దరఖాస్తు చేసుకునేందుకుప్రభుత్వం ఆన్లైన్ లో దరఖాస్తుల స్వీకరణప్రారంభించిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటిన తర్వాతతొలిసారిగా దరఖాస్తులు ఆహ్వానించడంతో మండల వ్యాప్తంగా రెండవరోజు కూడా అన్ని సచివాలయాల వద్ద రద్దీ నెలకొంది. ాను మోలు, పెరికీడు సచివాలయాల్లో రద్దీగా ఉన్నప్పటికీ ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేసి తమ అమూల్యమైన సేవలను అందిస్తున్నారు. లబ్ధిదారులు ఆందోళన చెందకుండా గౌరవంగా నమోదు చేసి పంపిస్తున్నామని కానుమోలు పంచాయతీ సెక్రటరీ బొమ్మసాని సుభాష్ కుమార్ తెలిపారు.

# వినాయక చవితి - లాలాపేట పోలీసుల సూచనలు



**గుంటూరు లాలాపేట సెప్టెంబర్ 8( మన న్యూస్ ప్రతినిధి):** (గణేష్) ఉత్సవ కమిటీలు మరియు ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు గణేష్ విగ్రహ ప్రతిష్ఠకు సంబంధిత అనుమతులు ముందుగానే పొందాలి. లౌడ్స్పీకర్లు/సౌండ్ సిస్టమ్ను అనుమతించిన సమయం, శబ్ద పరిమితుల్లోనే ఉపయోగించాలి. ట్రాఫిక్కు, ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలి. విద్యుత్ వైర్లు, జనరేటర్లు, దీపాల విషయంలో అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలి. మండపాల వద్ద స్వచ్ఛంద సేవకులను ఏర్పాటు చేసి జనసమ్మర్దాన్ని నియంత్రించాలి. మద్యం సేవించి ఊరేగింపులు, డీజేలు నిర్వహించడం మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం నిషేధం. ఊరేగింపుల సమయంలో ఇతర మతాల ప్రార్థనా స్థలాలు, ఆసుపత్రులు, పాఠశాలలు తదితర ప్రాంతాల్లో శాంతి భద్రతలకు భంగం కలగకుండా వ్యవహరించాలి. మహిళలు, పిల్లలు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు సమాచారం అందించాలి.భక్తితో పండుగ జరుపుకుందాం - బాధ్యతతో భద్రత కాపాడుకుందాం ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వీరభద్ర స్వామి ఉత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన అదనపు ఎస్పీకి ఘన సత్కారం



**గుంటూరు సెప్టెంబర్: 8 (మనం న్యూస్ ప్రతినిధి )**గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం గుంటూరు ఏఆర్ డీఎస్పీ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా అదనపు ఎస్పీ రమణమూర్తి ని ఘనంగా సన్మానించారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,ఐపీఎస్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన శ్రీ వీరభద్ర స్వామి వారి 25వ వార్షిక పల్లెర జాతర ఉత్సవాలు విజయవంతంగా ముగియడానికి విశేషంగా సహకరించినందుకు అదనపు ఎస్పీ రమణమూర్తి,ని ఏఆర్ఆర్ఐ హరి రెడ్డి కృష్ణయ్యలు నూతన వస్త్రాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి వంశీ స్వామివారి ఆశీస్సులు అందజేశారు. ఉత్సవాల నిర్వహణలో సహకరించిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

# క్రమ తప్పకుండా ప్రతిరోజు త్రాగు నీటి పరీక్షలు నిర్వహించి శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేస్తున్నాం

**విజయవాడ,ఆగష్టు,08,(మనం న్యూస్):** క్రమ తప్పకుండా ప్రతిరోజు నీటి పరీక్షలు ఖచ్చితంగా నిర్వహించి ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని మాత్రమే సరఫరా చేసేటట్టు అధికారుల చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి అన్నారు. ఎమినిటీ సెక్రటరీలు, అసిస్టెంట్ ఇంజనీర్లు ప్రతిరోజు తమ తమ వార్డుల్లో తమ తమ సెక్రటేరియట్ పరిధుల్లో నీటి పరీక్షలు కచ్చితంగా నిర్వహించి శుద్ధమైన త్రాగునీరు అందుతుందా లేదా అని నిర్ధారించుకోవాలని అన్నారు. ఎక్కడైనా త్రాగునీరు కలిసితం అవుతుందన్న సందేహం ఉన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చి ఆ సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించి కేవలం శుద్ధమైన త్రాగునీరే ప్రజలకు అందేటట్టు ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు డెప్యూటీ ఇంజనీర్లు క్రమ తప్పకుండా నిర్ణీత సమయాల్లో వాటర్ ట్యాంకులు కడగటం, స్కవరింగ్ లు చేసేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. మరోవైపు నగరంలో నిరంతరాయంగా డీసిల్టింగ్ పనులు ఎప్పటికప్పుడు చేస్తూనే ఉండాలని, కాలువల ప్రవాహంలో ఎటువంటి అడ్డంకులు లేకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. రానున్న వేసవి కాల దృశ్య తమ తమ పరిధిలో వారు తీసుకుంటున్న చర్యలపై ఒక ప్రణాళికను సిద్ధం చేసి త్రాగునీటిలో ఎటువంటి అంతరాయం లేకుండా సరఫరా చేయుటకు ఎటువంటి ప్రణాళికలు సిద్ధం చేశారు వంటి విషయాలపై నివేదికను సమర్పించాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు.

